RNI NO : TELTEL/2023/88524

మెదక్ సిరి దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 304
మంగళవారం, అక్టోబర్ 20, 2026 , పేజీలు - 4 వెల : 2/-



ఎల్‌నినో పరిస్థితులపై
కేబినెట్ సబ్‌కమిటీ

■ రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది.

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ.



హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కమిటీని ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, సీతక్క, తుమ్మల, వాకిటి శ్రీహరిలను సభ్యులుగా నియమించింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా సీఎం సలహాదారు రామకృష్ణారావు వ్యవహరించనున్నారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ కన్వీనర్‌గా ఉంటారు.ఇటీవల మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంత్రివర్గ ఉపసంఘం ఎల్‌నినో పరిస్థితులు సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు, సూచనలు ఇస్తుంది. రానున్న రోజుల్లో సాగు, తాగునీరు, విద్యుత్, పశుగ్రాసం కొరత, రిజర్వాయర్లు, నిధుల నిర్వహణ కీలకం కానున్న నేపథ్యంలో... ఆయా శాఖల మంత్రులతో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలు చేయాల్సిన పనులు, కేంద్ర సహకారం వంటి అంశాలపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చిసుంది.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నమైంది. వర్షాభావం కారణంగా సుమారు 11.18 లక్షల ఎకరాల్లోని పంటలు చేతికందే అవకాశం లేదనే అంచనాల నేపథ్యంలో? వివిధ శాఖల పరిధిలోని పరిస్థితుల నివేదికలను సేకరించి, ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.ఇటీవల జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కన్నా 17 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లుగా అధికారులు అంచనా వేశారు. సుమారు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు కూడా సర్కారు అంచనా వేస్తోంది. కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాలని ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీని కేటాయించాలని కూడా కోరింది. ఎల్?నినోను ఎదుర్కొనేందుకు ఇప్పటికే అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాజాగా కేబినెట్ నిర్ణయం మేరకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు చేసేందుకు డిప్యూటీ సీఎం భట్టి నేతృత్వంలో సబ్?కమిటీని ఏర్పాటు చేసింది.

ఎల్‌నినో ఎఫెక్ట్.. నీటి కొరత కారణంగా
రైతులు వరి సాగు చేయొద్దు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబరు 19 : సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గోదావరి నీళ్లకు అడ్డుకట్ట వేసేందుకు తమ ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. (సోమవారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ ఉండేలా ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ పనులను దసరా రోజు ప్రారంభిస్తామని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటాయి.గోదావరి నదిలో నీళ్లు లేవని.. నీళ్లను విని యోగంలోకి తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తామని మంత్రి తు మ్మల తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో సాగు చేయక పోయినా ఫర్వా లేదని.. కానీ చేతికందే పంటలు నీళ్లు లేక ఎండిపోయే దుస్థితి వద్దని అన్నదాతలకు సూచించారు. రైతన్నలు తక్కువ నీటి వినియోగం ఉండే పంటలు సాగు చేయాలని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి తగ్గడం నీటి కొరత కారణంగా రైతులు వరి సాగు చేయొద్దని సూచించారు. తాగునీటి కష్టాలు లేకుండా గోదావరి నీళ్లను నిల్వ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి తాను వివరించానని చెప్పారు. తక్షణమే దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులను వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

కుప్పం ఎన్నికలు..
ఛైర్మన్ పదవికి 13



అమరావతి, అక్టోబర్ 19:
కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. మున్సిపల్ ఛైర్మన్ స్థానంతో పాటు, వార్డు కౌన్సిలర్ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. దీంతో కుప్పంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం మొత్తం 13 నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీలైన టీడీపీ తరఫున రాజ్ కుమార్, వైసీపీ తరఫున గణేశ్ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.ఇక కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డు కౌన్సిలర్ స్థానాలకు గాను మొత్తం 282 నామినేషన్లు వచ్చాయి. అత్యధికంగా తెలుగుదేశం పార్టీ 146 నామినేషన్లు దాఖలు చేయగా, వైసీపీ 99 నామినేషన్లతో రెండో స్థానంలో నిలిచింది. జనసేన పార్టీ 13, బీజేపీ 2 నామినేషన్లు సమర్పించాయి. మరో 22 మంది స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు.నామినేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో, తదుపరి దశ అయిన నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రక్రియలు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థుల జాబితాపై స్పష్టత రానుంది.

హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, అక్టోబరు 19 :
తెలంగాణ హైకోర్టు సమీపంలోని మదీనా వద్ద ఉన్న 'బాంబే హోజరీ'లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. (సోమవారం) తెల్ల వారుజామున, హైకోర్టుకు ఎదురుగా ఉన్న మదీనా క్రాస్ రోడ్ వద్ద గల 'బాంబే హోజరీ' వస్త్ర దుకాణం, గోదాములో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, చార్మినార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. బాంబేహౌజరీ హోల్‌సేల్ షాప్, గోదాం నుంచి భారీగా పొగలు వెలువడుతున్నాయి. పొగల ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మంటలు ఇతర షాపులకు వ్యాపించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ కావడంతో భారీ ఎత్తున

పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మునుపెన్నడూ లేన ంత రసవత్తరంగా మారాయి. మహ బూ బ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్‌తో పాటు నల్గొ ండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గాల స్థానా లకు ఫారం-18 ద్వారా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈసారి ఓటర్ల జాబితాను పూర్తిగా కొత్తగా రూపొందిస్తుండటంతో పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను ప్రధాన రాజకీయ పార్టీల నీ భుజాన వేసుకున్నాయి. అధికార కాంగ్రెస్ ఇప్పటికే తమ అభ్యర్థుల ప్రకటన, ఓటర్ల నమోదులో ముందంజలో నిలవగా, విపక్ష బీఆర్ఎస్ , బిజెపి మాత్రం తగు వ్యూహంతో తుది అభ్యర్థుల ఎంపికపై అంతర్గత కసరత్తును ముమ్మరం చేశాయి.బలమైన నేతల కోసం కేసీఆర్ అన్వేషణప్రధానంగా గులాబీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌లు ఈ గ్రాడ్యుయేట్ స్థానాలను దక్కించుకోవడాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అనంతరం విద్యావంతులు, ఉద్యోగులు, పట్టభ ద్రుల్లో బీఆర్ఎస్ పట్ల ఉన్న అభిప్రాయాన్ని సానుకూ లంగా మార్చుకోవడానికి ఈ ఎన్నిక లను ఒక సువర్ణావకాశంగా కేసీఆర్ చూస్తు న్నారు. ఇందులో భాగంగానే సాంప్రదాయ ఓటు బ్యాంకుతో పాటు స్థానిక సోషల్ ఇంజ నీరింగ్ సూత్రాన్ని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉన్న నాయకులను బరిలోకి దించేందుకు కసరత్తు చేస్తున్నారు.క్యాడర్ నమ్మిన అభ్యర్థి అయితేనే గెలుపుఅధికారంలో లేని ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం పార్టీ కేడర్ పట్ల విధేయత మాత్రమే గెలుపును ఖాయం చేయలేదని బీఆర్ఎస్ అధిష్టానం గ్రహించింది. పట్టభద్రుల నియోజకవర్గాలు ఐదు ఆరు ఉమ్మడి జిల్లాల పరిధిలో విస్తరించి ఉండటం వల్ల, ప్రచారాన్ని గ్రామీణ స్థాయి వరకు వేగంగా తీసుకెళ్లగల అంగ బలం, అర్థ బలం ఉన్న నేతలకే ఓటు వేయాలని డిసైడ్ అయ్యారు. ఖర్చులు తట్టుకుని, సొంత బలంతో విస్తృత ప్రచారం చేసుకోగల ఆర్థిక పటిష్టత ఉన్న అభ్యర్థులతో కేసీఆర్, కేటీఆర్‌లు ఇప్పటికే ముఖాముఖి సమావేశాలు పూర్తి చేశారు. మరోవైపు, అధికార కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వ సంక్షేమం, టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు, ఉద్యోగ నియామకాలను అస్త్రంగా చేసుకుని పట్టభద్రులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇక బిజెపి తన అర్బన్ ఓటు బ్యాంకుతో పాటు మోదీ ప్రభుత్వ ఇమేజ్‌తో నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున పేర్లను పంపించి టికెట్ల ఎంపికను కొలిక్కి తెచ్చే పనిలో పడింది. విపక్షాల అభ్యర్థుల ఖరారులో జరుగుతున్న కొంత అభ్యర్థి ఆర్థిక-సామాజిక బలాలు సరిగ్గా కుదిరితేనే కాంగ్రెస్‌ను నిలువరించడం సాధ్యమవుతుందని గులాబీ శ్రేణులు బలంగా నమ్ముతున్నాయి.

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే
ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్19:
రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరి ష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్ని ర్మాణం తోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తు న్నట్లు తెలిపారు.34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు వివరించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68, 858 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని చెప్పా రు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారమని పేర్కొన్నారు. సాగుదారులను గుర్తించి చట్టబద్ధ మైన భూ హక్కుల కల్పన చేస్తున్నామని అన్నా రు. నారాయణ



పురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించామని సోదాహరణంగా వివరించారు. సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించామని తెలిపారు. పాస్ పుస్తకాలతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా సహా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు..
భారీగా ఎస్ఐల బదిలీ



హైదరాబాద్:
హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది.బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

'నవంబర్‌లోగా కాఫర్ డ్యాం నిర్మించాలి'.. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద
కవిత డిమాండ్



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 19:
కాళేశ్వరం ప్రాజెక్టులో భా గమైన కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్‌ను టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత సందర్శించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ వ్యూ పాయింట్ నుంచి గోదా వరి ప్రవాహాన్ని పరిశీలించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నెలకొన్న నీటి సమస్యను పరిశీలించేందుకు కవిత పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. ప్రాణహిత నీటిని మళ్లించేందుకు కాఫర్ డ్యాం నిర్మించాలని డిమాండ్ చేశారు. నవంబర్ నెలాఖరులోగా కాఫర్ డ్యాంను నిర్మించకుంటే కన్నెపల్లి పంపు హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.మేడిగడ్డను బూచీగా చూపి రైతులకు నష్టం చేయవద్దని కవిత అన్నారు. ప్రశ్నించి, పోరాడటమే కాకుండా ప్రభుత్వానికి పరిష్కార మార్గాలను చెబుతున్నామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్న చిత్తశుద్ధితో తాము ఇక్కడ వరకు వచ్చామని తెలిపారు. ఏదో రాజకీయాలు చేస్తూ టీవీల్లో కనిపించాలనే ఉద్దేశం ఉన్న పార్టీ టీఆర్ఎస్ కాదని.. తాము చేసిన సూచనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని రైతులకు మేలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే పై అసహనం తో తాళ్లపేట ప్రజలు

మహిళా సర్పంచ్‌కు అండగా జగన్‌మోహన్‌రావు

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం.
అక్టోబర్ 19(మెదక్ టుడే న్యూస్)

దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామంలో బతుకమ్మ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనపై ఉద్రిక్తత కొనసాగుతోంది. బతుకమ్మ ఆడుతున్న మహిళలను పోలీసులు అడ్డుకున్నారని, ఈ క్రమంలో గిరిజన మహిళా సర్పంచ్‌పై దండేపల్లి సీఐ రమణమూర్తి దాడి చేసి కొట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గ్రామాన్ని సందర్శించేందుకు తాళ్లపేటకు వచ్చిన సమయంలో, ఆయన పర్యటనను గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే



సమయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాతెన జగన్‌మోహన్‌రావు తాళ్లపేటకు చేరుకుని గిరిజన మహిళా సర్పంచ్‌తో పాటు బాధిత మహిళలను పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, వారికి అండగా నిలిచారు.

గిరిజన మహిళా సర్పంచ్‌పై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిరసనలో భాగంగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించడంతో తాళ్లపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బతుకమ్మ వేడుకల సందర్భంగా జరిగిన ఘట నపై అధికారులు వెంటనే స్పందించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

పీజీఆర్ ఎంక్లేవ్, మాధవపురి హిల్స్‌లో
ఘనంగా సద్దుల బతుకమ్మ



● కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవరెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని పీజీఆర్ ఎంక్లేవ్ , మాధవపురి హిల్స్ కాలనీల శ్రీ పోచమ్మ తల్లి మరకత లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహా దేవరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మహాదేవరెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులంతా కలిసికట్టుగా సంప్రదాయ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ సభ్యుల కృషిని, కాలనీవాసుల సహకారాన్ని ఆయన కొనియాడారు. కాలనీ మహిళలు మాట్లాడుతూ.. పార్కు స్థలం, ఆలయ ప్రాంగణ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తూ, వేలాది మంది మహిళలకు చక్కటి ఏర్పాట్లు కల్పించినందుకు మహాదేవరెడ్డికి, ఆలయ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



కోరుట్లలో బతుకమ్మ నిమజ్జన వేడుకలు



● జగిత్యాల జిల్లా.

కొరుట్ల,అక్టోబర్19 : మెదక్ టుడే న్యూస్

కోరుట్ల నియోజకవర్గం పట్టణంలో బతుకమ్మ నిమజ్జన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావు తో పాటు కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహిళా సోదరీమణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న
మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



● లింగమయ్య కాలనీ, శ్రీరాం నగర్, సాయి కాలనీల్లో ఘనంగా పూజలు, అన్నదానం
● నిమజ్జన ఊరేగింపులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపు



అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా సందర్శించారు. ఈ సందర్భంగా లింగమయ్య కాలనీ, శ్రీరాం నగర్ కాలనీ, ఫేజ్-2, సాయి కాలనీల్లోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా కాలనీల ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ... శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగింపు ఘట్టానికి చేరుకున్నాయని తెలిపారు. నవరాత్రులు పూర్తవుతున్న నేపథ్యంలో నిర్వహించే అమ్మవార్ల నిమజ్జన ఊరేగింపును ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. ముఖ్యంగా శోభాయాత్ర సాగే మార్గాల్లో విద్యుత్ తీగలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఉత్సవ నిర్వాహకులు విద్యుత్, పోలీస్ శాఖల సమన్వయంతో తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుని నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లింగమయ్య కాలనీ లో అంగరంగ వైభవంగా
సద్దుల బతుకమ్మ సంబరాలు



● రామాలయం దేవాలయం ఎదుట ఘనంగా వేడుకలు
● మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
● తరలివచ్చిన వేలాది మంది మహిళలు.. రాత్రి 11 గంటల వరకు సాగిన ఆటపాటలు

అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని లింగమయ్య కాలనీ శ్రీ రామాలయం ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళలు లయబద్ధమైన చప్పట్లు, కోలాటాలు, బతుకమ్మ పాటలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. రాత్రి 11 గంటలు దాటినా వేలాది మంది మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడటంతో ఆధ్యాత్మిక, పండుగ శోభ వెల్లివిరిసింది. ఇంతటి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసి సంబరాలు విజయవంతం చేసిన మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్‌కు కాలనీ మహిళలు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను తన ఆధ్వర్యంలో ఇంతటి ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందన్నారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉదయం నుంచే ప్రాంగణాన్ని సిద్ధం చేసి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంబరాలు విజయవంతం కావడానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ అధికారులు, సిబ్బందికి, బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులకు మరియు కాలనీ వాసులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రైవేట్ భూముల్లో వీడియోలు.. రేవంత్ రెడ్డి అనుచరుడికి దేహశుద్ధి



మహబూబ్‌నగర్ : ప్రైవేట్ భూముల్లోకి వెళ్లి వీడియోలు తీస్తూ దొరికిపోయిన రేవంత్ రెడ్డి అనుచరుడు కొడంగల్ నర్సింహను స్థానికులుదేహశుద్ధి చేశారు. వనపర్తి జిల్లా మానవపాడులోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కూతురు , వియ్యంకుల భూముల్లోకి అక్రమంగా వెళ్లి వీడియోస్, రీల్స్ చేస్తూ కొడంగల్ నర్సింహ ను పట్టుకున్నారు. ప్రైవేట్ భూముల్లో నీకేం పని అని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

భవానిపురంలో ఘనంగా
సద్దుల బతుకమ్మ సంబరాలు



● ఆకట్టుకున్న మహిళల ఆటపాటలు
● ఉత్సాహంగా పాల్గొన్న వేలాది మంది మహిళలు
● విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మాజీ కౌన్సిలర్ సింగీతం నవనీత జగదీశ్వర్

అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్ భవానిపురం వాసవి కళ్యాణ మండపంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 8వ వార్డు మాజీ కౌన్సిలర్ సింగీతం నవనీత జగదీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాలనీకి చెందిన వేలాది మంది మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ, ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మహిళలకు, వారితో వచ్చిన చిన్నారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆకర్షణీయంగా, పెద్దగా బతుకమ్మలను పేర్చిన నలుగురు మహిళలకు మాజీ కౌన్సిలర్ నవనీత జగదీశ్వర్ మొదటి, రెండవ, మూడవ, నాల్గవ బహుమతులను అందజేశారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ: సింగీతం నవనీత జగదీశ్వర్ అనంతరం సింగీతం నవనీత జగదీశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కాలనీ మహిళలందరితో కలిసి ఇంత ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఉదయం నుంచే మహిళలు వివిధ రకాల పూలను సేకరించి భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారని అభినందించారు. ఈసారి పెద్ద బతుకమ్మలు తయారుచేసిన నలుగురికి ప్రోత్సాహక బహుమతులు అందించామని, వచ్చే ఏడాది మరింత భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసి ఎక్కువ మందికి బహుమతులు అందేలా చూస్తామని తెలిపారు. ఆ గౌరీదేవి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు. ఏడేళ్లుగా అండగా ఉంటున్నారు: కాలనీ మహిళలు గత ఏడు సంవత్సరాలుగా నవనీత జగదీశ్వర్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయని కాలనీ మహిళలు కొనియాడారు. వేలాది మంది మహిళలు వచ్చినా ఎలాంటి తోపులాటలు, ఇబ్బందులు లేకుండా భోజన, రవాణా, తాగునీటి సదుపాయాలు అద్భుతంగా కల్పించారని తెలిపారు. మహిళల పట్ల వారు చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎనలేనివని, నవనీత జగదీశ్వర్ కుటుంబ సభ్యులపై ఆ జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మహిళలు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కిష్టాపూర్‌లో ఘనంగా
దుర్గాదేవి హోమం



చేగుంట అక్టోబర్ 19 మెదక్ టుడే న్యూస్

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవమి పర్వదినం సందర్భంగా చేగుంట మండలం కిష్టాపూర్ గ్రామంలో శ్రీ మహిషాసుర మర్దిని (సిద్ధిధాత్రి) అవతారంలో అమ్మవారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోమాత పూజ, గణపతి పూజ, నవగ్రహ రుద్ర, శ్రీ లక్ష్మీ సహిత దుర్గాదేవి హోమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పురోహితులు రాఘవ శర్మ సమక్షంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమం జరిగింది. ఈ కార్యక్రమంలో భవాని మాలాధారణ భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



షిరిడీ సాయి కాలనీలో కన్నుల పండువగా
సద్దుల బతుకమ్మ సంబరాలు

- అంబరాన్నంటిన మహిళల ఆటపాటలు, కోలాటాలు
- బోయిని బాలమణి బాలరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు
- రెండు దశాబ్దాలుగా కాలనీ అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని కొనియాడిన కాలనీవాసులు





అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

బీరంగూడ డివిజన్ పరిధిలోని షిరిడీ సాయి కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాలనీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళలు చప్పట్లు, కోలాటాలతో లయబద్ధంగా ఆడుతూ పాడుతూ బతుకమ్మ పాటలతో కాలనీ ప్రాంగణాన్ని మార్మోగించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కాలనీ మహిళలు, పెద్దలు మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను ఇంత ఘనంగా, అందరూ ఒక్కచోట చేరి ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ఏర్పాట్లు చేసిన బోయిని బాలమణి బాలరాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలోనే కాకుండా, గత 20 సంవత్సరాలుగా కాలనీలోనే ఉంటూ ప్రతి పండుగను కాలనీవాసులందరితో కలిసి ఘనంగా నిర్వహించడం వారికి ఆనవాయితీగా మారిందని గుర్తుచేశారు. కాలనీలో ఇలాంటి నాయకత్వం ఉండడం తమ కాలనీ అదృష్టమని మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

అలాగే కాలనీ పెద్దలు మాట్లాడుతూ... పండుగల నిర్వహణలోనే కాకుండా కాలనీ అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ బాలమణి బాలరాజ్ ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరా, వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనలో వారు నిరంతరం చొరవ చూపుతూ కాలనీ పురోగతికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా స్థానికులకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.

అనంతరం ప్రకృతిని ఆరాధిస్తూ, తీరొక్క పూలతో గౌరమ్మను కొలిచిన మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చుపుచ్చుకుని, చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలకు, భక్తులకు సద్దుల ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో కాలనీ కమిటీ ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకురాళ్లు, కాలనీ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేగుంట లో సద్దుల బతుకమ్మ
పండుగ వేడుకలు



చేగుంట అక్టోబర్ 19 మెదక్ టుడే న్యూస్‌రి

చేగుంటలో సోమవారం నాడు స్థానిక సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్టేజి వేసి కళాకారులతో ఆటపాలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాల్గొని అందరికీ సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలుతెలియ జేశారు.చేగుంట గ్రామాల్లో అన్ని వీధుల నుంచి ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ,వార్డు సభ్యులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జూకంటి రాజా గౌడ్, దుబ్బాక నియోజక వర్గం బి ఎల్ ఎ కోఆర్డినేటర్ కో ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, మొజా మిల్,ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మహేష్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,పుర్ర ఆగం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

- పెద్ద చెరువు వద్ద వేలాదిగా తరలివచ్చిన మహిళలు
- ఆటపాటలు, కోలాటాలతో మార్మోగిన పరిసరాలు
- ఘనంగా ఏర్పాట్లు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ వేడుకలు అమీన్‌పూర్ పెద్ద చెరువు ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను చెరువు కట్టపై కొలువుదీర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆకట్టుకున్న ఆటపాటలు.. కిటకిటలాడిన పెద్ద చెరువు కట్ట: వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. ప్రముఖ గాయనీ గాయకుల బతుకమ్మ పాటలకు అనుగుణంగా మహిళలు లయబద్ధంగా ఆడుతూ, పాడుతూ ఉత్సాహంగా గడిపారు. మహిళల కోలాటాలు, యువతుల నృత్యాలు, చిన్నారుల కేరింతలతో పెద్ద చెరువు కట్ట పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. బతుకమ్మల చుట్టూ వలయాలుగా చేరి చప్పట్లు కొడుతూ మహిళలు పాడిన పాటలతో ప్రాంగణమంతా మార్మోగింది. చెరువు కట్ట మొత్తం మహిళలతో కిక్కిరిసిపోయి జనసంద్రంగా మారింది. వచ్చిన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. చీకటి పడ్డాక మహిళలందరూ భక్తిభావంతో బతుకమ్మలను చెరువు నీటిలో నిమజ్జనం చేసి, వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు.మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ: తుమ్మల పాండురంగారెడ్డి ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన ఆచార వ్యవహారాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనం. ప్రకృతిని ఆరాధించే ఏకైక గొప్ప సంస్కృతి మన తెలంగాణది. ఎన్నో ఏళ్లుగా అమీన్‌పూర్ పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మను ఇంత అద్భుతంగా నిర్వహించుకోవడం మాకెంతో సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తోంది. నేడు వేలాది మంది మహిళలు ఒకే చోట చేరి ఇంత ఉత్సాహంగా పండుగ జరుపుకోవడం చూస్తుంటే కనులవిందుగా ఉంది. సమాజంలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనదని, వారి సంతోషమే ప్రతి ఇంటికి శ్రీరామ రక్ష అని ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలను ఇంతటి విజయవంతం చేసిన ప్రతి ఒక్క మహిళామూర్తికి, సహకరించిన గ్రామ పెద్దలకు, నిర్వాహకులకు ఆయన పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు మరియు వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

గ్రీన్ మేడోస్ కాలనీలో ఘనంగా
సద్దుల బతుకమ్మ వేడుకలు



అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ పరిధిలోని గ్రీన్ మేడోస్ కాలనీలో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. కాలనీలో నూతనంగా ఏర్పాటైన గ్రీన్ మేడోస్ కాలనీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాలనీలోని మహిళలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తీరొక్క పూలతో బతుకమ్మలను రంగురంగులుగా పేర్చి, కాలనీ ప్రాంగణంలో ప్రతిష్టించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జీవగడ్డగా నిలిచే బతుకమ్మ పండుగను కాలనీవాసులందరి మధ్య ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఇటువంటి సామూహిక వేడుకలు మహిళల మధ్య ఐక్యతను పెంపొందించడమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించడానికి దోహదపడతాయని తెలిపారు.

ఈ సంబురాలలో మహిళా సంఘం సభ్యులు, కాలనీ మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మను ఘనంగా సాగనంపారు.

వడియారంలో అంగరంగ వైభవంగా
సద్దుల బతుకమ్మ



చేగుంట అక్టోబర్ 19 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం వడియారం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బతుకమ్మ ఘాట్ వద్ద లైట్లు సౌండు ఏర్పాట్లు చేశారు.మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలతో సందడి చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

కరువు, ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చైర్మన్‌గా భట్టి విక్రమార్క

తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు, ఎల్ నినో ప్రభావాన్ని సమీక్షించి, వాటిని అధిగమించేందుకు అవసరమైన చర్యలపై సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ మంత్రివర్గ ఉపసంఘానికి డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి ఈ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉండన్నారు.ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును ఈ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించారు. ఆయన సబ్‌కమిటీ సమన్వయ బాధ్యతలు నిర్వహించడంతోపాటు, కమిటీ తీసుకునే నిర్ణయాలు, సిఫార్సులపై ముఖ్యమంత్రికి ఎప్పటికప్పుడు సమాచారం అందించనున్నారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

అమీన్‌పూర్ పెద్ద చెరువు వద్ద ఈరోజు
అంగరంగ వైభవంగా 'రావణ దహనం'

- మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు పూర్తి
- ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ గాయనీ గాయకుల సంగీత విభావరి, జబర్దస్త్ కమెడియన్ల నవ్వుల జల్లులు
- లక్షలాది మంది తరలివచ్చే అవకాశం -- భారీ పోలీస్ బందోబస్తు, పటిష్ట భద్రత
- కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పాండురంగారెడ్డి పిలుపు



అమీన్‌పూర్, అక్టోబర్ 19:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట వద్ద ఈరోజు సాయంత్రం 6:00 గంటలకు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే 'రావణ దహనం' మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ తుమ్మల పాండురంగారెడ్డి గారి ప్రత్యేక ఆధ్వర్యంలో ఈ వేడుక కనుల పండువగా, మునుపెన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకలో ప్రముఖ సినీ, జానపద గాయనీ గాయకుల పాటల కచేరీతో పాటు, జబర్దస్త్ హాస్య నటుల ప్రత్యేక ప్రదర్శనలు, స్థానిక మరియు విభిన్న కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. సుమారు లక్షలాది మంది ప్రజలు ఈ కార్యక్రమానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీసుల సహకారంతో భారీ బందోబస్తు, ప్రత్యేక పార్కింగ్ వసతులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరియు సీసీ కెమెరాల నిఘా ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఈ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ:చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే ఈ రావణ దహన కార్యక్రమం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, మన ప్రాంత ఐక్యతను చాటిచెప్పే మహా వేడుక. అమీన్‌పూర్ గ్రామ ప్రజలే కాకుండా, పరిసర ప్రాంతాలైన అన్ని కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, చిన్నారులు మరియు పెద్దలు కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో తరలిరావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ ఉత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, కార్యక్రమాన్ని అఖండ విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు మరియు ప్రత్యేక బారికేడ్ల ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది.

వడియారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు
ముగ్గు పోసిన ప్రత్యేక అధికారి



చేగుంట అక్టోబర్ 19 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం వడియారం గుడిసెలు లేని గ్రామంగా వడియారాన్ని తీర్చిదిద్దే సంకల్పంతో దసరా పర్వదినాన వడియారం గ్రామం 1వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు.మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రత్యేక అధికారి హేమాభార్గవి ఆధ్వర్యంలో, సర్పంచ్ అంకన్నగారి సాయికుమార్ గౌడ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాన్ని గుడిసెలు లేని గ్రామంగా మార్చడానికి అందరి సహకారం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నామమాత్రంగా కొత్త ఓట్ల దరఖాస్తులు - ములుగులో 751 మాత్రమే

హైదరాబాద్:తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. 'సర్?'లో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో ప్రకటన చేసింది. అయితే ఇవన్నీ అభ్యంతరాలు, ఫిర్యాదుల కాలంలో అందినవి కావని తెలుస్తోంది. అంతకు ముందు అందిన వాటిని కూడా కలిపారు.రాష్ట్రంలో 'సర్?' సర్వేలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురించిన రోజున ఓటర్ల నమోదు పత్రాలు సమర్పించకపోవడం, చిరునామా లేకపోవడం, శాశ్వత వలస, మరణం, డూప్లికేట్ ఓట్ల కారణంగా 73.39 లక్షల ఓట్లను తొలగించారు. అనేక చోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ, బీఎల్‌వోలు ఎలాంటి విచారణ లేకుండానే, వారిని తొలగించారని రాజకీయ



పార్టీలు ఆరోపించాయి.ఏఎస్?డీడీ జాబితా నుంచి పొరపాటున తమ ఓటు తొలగిస్తే, ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. అయితే అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయనేది గమనార్హం. దీనికి అదనంగా ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన శిబిరాల ద్వారా 36,771 దరఖాస్తులు అందాయి. అంటే 'సర్' కార్యక్రమంలో భాగంగా ఏఎస్?డీడీ జాబితా ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో అందిన మొత్తం ఫారం-6 దరఖాస్తులు కేవలం 2,07,146 మాత్రమే.ఏడాది ప్రారంభం నుంచి 10.45 లక్షల దరఖాస్తులుఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు, కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా 10,45,519 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇప్పటివరకు 5,12,960 దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆమోదించి, వారి పేర్లను తుది జాబితాలో చేర్చారు. సరైన పత్రాలు లేకపోవడం వల్ల 2,23,416 దరఖాస్తులు తిరస్కరించారు. మరో 3,09,143 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా పరిశీలించి, అర్హులైన వారిని నవంబర్ 9న ప్రకటించబోయే 'సర్-2026' తుది జాబితాలో చేర్చనున్నారు. సర్?లో భాగంగా కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ కాలంలో కొత్త ఓటరు నమోదు కోసం అత్యధికంగా 39,101 దరఖాస్తులు హైదరాబాద్‌లో అందగా, అత్యల్పంగా 751 దరఖాస్తులు ములుగులో అందాయి.

మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణ చేపట్టండి..

హైదరాబాద్ : మాక్స్‌బియన్ ఫార్మా కానీ, మైండ్‌వాల్ట్ కార్పొరేట్ స్కూల్స్ కానీ, మెడికవర్ ఆస్పత్రుల మీద వస్తున్న ఆరోపణలపై అక్కడున్న మీడియా వాళ్లు అడిగినపుడు రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో మొదలేమో తనను పెయిడ్ క్వశ్చన్స్ అడగకండి అన్నరు.. తర్వాతేమో ఒక్క ఆధారమన్నా చూపించండి అన్నరు. ఇవన్నీ అంశాలల్లో కూడా కొన్ని నెలల నుంచి ఆధారాలు బయటపెడుతూనే ఉన్నామని బీఆర్ ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ తెలిపారు.తెలంగాణ



భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. . ఎట్లా ఒక ఆస్పత్రిని రూ.13200కు అమ్మేస్తరు.. ఆ ఆస్పత్రిలో ఉన్న డైరెక్టర్లలో అల్లుడు మాక్స్‌బియన్ ఫార్మాలో ఉంటరు.. అమ్మాయి నిర్మాణాలు చేస్తున్న కార్పొరేట్ స్కూల్స్ అయిన మైండ్‌వాల్ట్‌లో ఉంటరు.. ఇవాళ ఇవన్నింటి మీద ప్రశ్నలు అడిగినప్పుడు రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదు.. ఎదురేమో రకరకాల దుష్ప్రచారం చేస్తరని మన్నె క్రిశాంక్ ఆరోపించారు.వారికి, వారి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఛానళ్లు, పత్రికల్లో కేటీఆర్, కేసీఆర్‌మీద దుష్ప్రచారాలు చేయడం..వాళ్లు నేరుగా వచ్చి సమాధానాలు కూడా చెప్పడం,, కేటీఆర్, హరీశ్ రావు సమాధానాలు చెప్పడం, కేసీఆర్ లీగల్ గా ఎదుర్కోవడం, కమిషన్‌కు సమాధానాలు చెప్పడం.. అవును రేవంత్ రెడ్డి మీకు సంబంధం లేకపోతే విచారణ చేపట్టండి. సులభంగా అయిపోతది.. ఇవేమిట్లో కూడా మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణకు ఆదేశించండి అయిపోతది. ఆ సీబీఐ ముందు మేం పోయి డాక్యుమెంట్స్ పెడతం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో సీబీఐ రావాలంటే రేవంత్ రెడ్డి అనుమతి ఉండాలి. మరి రేవంత్ రెడ్డి ఇందులో ఏం లేదు ఒక్క ఆధారం కూడా లేదన్నప్పుడు .. మీరు అంత క్లీన్‌గా ఉన్నపుడు ఇక్కడ పెట్టిన ఈ అంశాల మీద సీబీఐ విచారణ పెట్టండి.. మేమే ఈ డాక్యుమెంట్స్ , డైరెక్టర్స్, షేర్ హోల్డర్స్ అన్నీ పెడతమన్నారు మన్నె క్రిశాంక్ .

హైదరాబాద్‌లో నకిలీ నంబర్ ప్లేట్లపై పోలీసుల ఉక్కుపాదం.. 100 మందిపై కేసులు

హైదరాబాద్, అక్టోబర్ 19:
నకిలీ నంబర్ ప్లేట్ల వాహనాలపై నగర ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతు న్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యే క తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా వాహనాలు సీజ్ చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వాహనాలు వినియో గిస్తున్న 100 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. గత 8 నెలల్లో 88 ద్విచక్ర వాహనాలతోపాటు12 కార్లను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. నకిలీ, మార్చిన, అనధికారిక నంబర్ ప్లేట్లు చట్ట రీత్యా నిషేధమని నగర ప్రజలకు ట్రాఫిక్ పోలీసులు స్పష్టం



చేశారు.హెచ్‌ఎస్‌ఆర్‌పీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద నంబర్ ప్లేట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారికి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. నకిలీ నంబర్ ప్లేట్లను వినియోగించడం వల్ల వాహనాలు గుర్తించడం కష్టమవుతుందని పోలీసులు పేర్కొన్నారు. ఇది నేరాల దర్యాప్తు, ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సవాలుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక వాహనదారులు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ సంబంధించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేస్స్?న్నారు. నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లనే అమర్చుకోవాలని సూచిస్తున్ను. రిజిస్ట్రేషన్ నంబరులో ఎలాంటి మార్పులు చేయవద్దని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి.. వాహనాలు సీజ్ చేయడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు.. భారీగా ఎస్ఐల బదిలీ

హైదరాబాద్ :
హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీ పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పాలనాపరమైన మార్పులు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సీపీ సజ్జనార్ ఆదేశం
ఒకేచోట ఎక్కువకాలం పనిచేస్తున్న వారిని బదిలీ చేసినట్లు వెల్లడి
హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది.బదిలీ అయిన అధికారులు తక్షణమే



తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

రేవంత్ అసమర్థతో హరిగోస పడుతున్న రైతాంగం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మహబూబ్ నగర్ : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లాలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో ఎండిపోయిన వరి పంటలను బీఆర్ఎస్) శ్రేణులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు.ఇది నిజమైన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్ నినో పేరుతో కాలం వెలిబుచ్చు తున్నా రని విమర్శించఆరు. పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండున్న ర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నార, ని వారంతా ప్రభుత్వంపై తిరగబడే అనివార్యత ప్రభుత్వమే కల్పించిం దని పేర్కొన్నారు. రైతులు



అధైర్య పడొద్దని అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగం చెబుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డికి కరెంట్ సరఫరాపై అవగాహన, సోయి లేదని అన్నారు. నేటికి శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉందని, నీటి లభ్యత ఉన్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడుపతలేరని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఘోరమైన వైఫల్యం చెందిందని వెల్లడించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవిందు నాయక్, అలీం పాల్గొన్నారు.

తెల్ల 'బంగారం'.. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ రూ.9,200



జమ్మికుంట(కరీంనగర్): పత్తి రైతులకు ఈ ఏడాది ధరలు ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే మద్దతు ధరను మించి లభిస్తుండ డంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా 9,200 రూపాయల ధర పలికింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత సీజన్‌లో సీసీఐ క్వింటాల్‌కు 8,110 మద్దతు ధర చొప్పున 10,666 మంది రైతుల నుంచి 1,45,057 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు 1,18,638 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వం క్వింటాల్‌కు 8,667 రూపా యలు మద్దతు ధర నిర్ణయించగా, మార్కెట్‌లో అంతకుమించి ధరలు పలుకుతున్నాయి.సెప్టెంబరు23 నుంచి కొత్త పత్తి మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది. తొలి రోజుల్లో క్వింటాల్‌కు రూ.8600 వరకు ధర పలకగా.. రోజులు గడుస్తున్న కొద్దీ పత్తి నాణ్యత పెరగడం, వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.ఈ సీజన్‌లో మార్కెట్‌కు ఇప్పటివరకు 2,500 క్వింటాళ్ల పత్తి వ చ్చింది. మంగళవారం జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌కు సుమారు 150 వాహ నాల్లో 690 క్వింటాళ్ల పత్తి రాగా, గరిష్ఠ ధర 9,200, మోడల్ ధర 8,900, కనిష్ఠ ధర ఎనిమిది వేల రూపాయలు లభించింది.

ఉపాధి కల్పనే ధ్యేయంగా అడుగులు - 5,341 సంస్థల స్థాపనకు ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే పారిశ్రామిక విస్తరణపై దృష్టిసారించింది. రాజధానిలోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలకు సైతం పరిశ్రమలు విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. గడిచిన 26 నెలల సమయంలోనే రాష్ట్రంలో 5,341 సూక్ష్మ మధ్య, భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.38,341.93 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసింది. దీంతో



తెలంగాణలో 1,31,083 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.పెట్టుబడుల విస్తరణపై దృష్టిరా ష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు మారుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ పెట్టుబడులు అవసరమయ్యే రంగాల్లో కార్యకలాపాలు విస్తరించడం, పరిశ్రమల సంఖ్య కంటే వాటిలో పెట్టుబడుల విలువ అధికంగా ఉండేలా చూడటం వంటివి రాష్ట్ర పారిశ్రామిక రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంకేతంగా ప్రభుత్వం భావిస్తోంది. పెట్టుబడుల అభివృద్ధి విధానాలపై పరిశ్రమల శాఖ తాజాగా ప్రభుత్వానికి నివేదించింది.

జేఎన్‌టీయూలో అద్భుతం రివర్స్ బోర్లతో పెరుగుతున్న భూగర్భ జలాలు

హైదరాబాద్: సాధారణంగా హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతుంటాయి. వేసవి వచ్చిందంటే చాలు ట్యాంకర్ల కోసం ఎదురుచూపులు తప్పవు. కానీ జేఎన్‌టీయూ క్యాంపస్‌లో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ఎంత ఉన్నా భూగర్భ జలాలు మాత్రం సమృద్ధిగా ఉంటున్నాయి. ఇందుకు కారణం ఆ వర్సిటీ అనుసరిస్తున్న వినూత్న వర్షపు నీటి సంరక్షణ విధానమే.వర్షపు నీటి నిల్వకు రివర్స్? బోర్ల ఏర్పాటుప్రకృతి ప్రసాదించిన ప్రతి చుక్కనూ ఒడిసిపట్టి భూమిలోకి పంపాలనే ఉద్దేశంతో జేఎన్‌టీయూ జలవనరుల శాఖ ఈ బృహత్తర ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా క్యాంపస్ ప్రాంగణంలో వినూత్న రీతిలో రివర్స్ బోర్లను ఏర్పాటు చేశారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి ఏకంగా 11 ప్రాంతాల్లో 15 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు ఉండే భారీ నీటి తొట్టెలను నిర్మించారు.ఈ తొట్టెలలోకి చేరిన వర్షపు నీరు ఎలాంటి వృథా లేకుండా, కేవలం క్షణాల



వ్యవధిలో భూమి 200 అడుగుల లోతుకు వెళ్లేలా పకడ్బందీ సాంకేతిక ఏర్పాట్లు చేశారు. గురుత్వాకర్షణ శక్తి కారణంగా ఈ బావుల్లోకి ప్రవేశించిన నీరు వేగంగా భూమిలోకి ఇంకుతుంది. అలా రూ. 40 లక్షల వ్యయంతో మొత్తం 24 చోట్ల ఈ బోర్?వెల్స్‌ను ఏర్పాటు చేశారు.ప్రతి ఏడాది సుమారు 8 కోట్ల లీటర్ల నీరు భూమిలోకిఈ అద్భుతమైన విధానం ద్వారా జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ప్రతి సంవత్సరం సుమారు 8 కోట్ల లీటర్ల వర్షపు నీరు భూగర్భంలోకి చేరుతోంది. ఫలితంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నీటి మట్టాలు పడిపోతున్నా, క్యాంపస్‌లో మాత్రం జలకళ తప్పకుండా ఉంది. ఇక్కడ వేసవిలో సైతం భూగర్భ జలమట్టం కేవలం 15 నుంచి 20 మీటర్ల లోతులోనే ఉంటోందని, శీతాకాలంలో ఇది 10 మీటర్ల కంటే తక్కువగా నమోదవుతోందని జలవనరుల శాఖ ప్రొఫెసర్ ఎం.వి.ఎస్. గిరిధర్ తెలిపారు. దీనివల్ల క్యాంపస్‌కు బయటి నుంచి తాగునీటి ట్యాంకర్లను తెప్పించుకోవాల్సిన అవసరమే లేకుండా పోయిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రకృతిని రక్షించుకుంటూ, నీటిని వృథా చేయకుండా జేఎన్‌టీయూ చూపుతున్న ఈ చొరవ హైదరాబాద్?లోని ప్రతీ ఒక్కరికీ, ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..